

# మనమంతా భారతీయులం

**– మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో భోగి గణపతి పీఠం బృందంతో సంఘీభావం తెలిపిన గణేశ ఉత్సవ సమితి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారతదేశంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఉరుసు ఉత్సవాలను నిర్వహించుకుంటున్న నగర ముస్లింలకు భోగి గణపతి పీఠం బృందం ఆధ్వర్యంలో నగరగణేశ ఉత్సవ సమితి స్నేహ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జె.రామారావుపేట నుండి జగన్నాధపురం వంతెన మీదుగా వచ్చిన ముస్లింలకు స్వీట్స్ తినిపించి సాగనంపారు.

అదే రీతిగా ముస్లింలు గణేశ నిమజ్జనం సందర్భంగా ఉత్సవం చేసుకుంటున్న హిందూ సోదరులకు పరస్పర ఆలింగనంతో మత సామరస్యత చాటుకున్నారు. ఆకుపచ్చ స్టార్ జెండాలతో ముస్లింలు కాషాయ వర్ణ ఓం జెండాలతో హిందువులు కలిసిన జగన్నాధపురం వారధి చూపరులను అలరించింది. ఈ సందర్భంగా సమితి గౌరవ అధ్యక్షులు, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ కులమత ఆచారాలు ఏమైనా అవి ఇంటి గడప వరకు వుండాలని సమాజంలో భారత పౌరులుగా పరస్పరం దేశ సమగ్రత కోసం సమిష్టిగా ఐకమత్యంతో ప్రగతి సాధించాలన్నారు. సమితి జిల్లా అధ్యక్షులు యెనిమి రెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ దేశ పౌరులుగా భారత మాత ముద్దుబిడ్డలుగా పండుగల పరమార్ధాన్ని గ్రహించి లోకహితానికి అంకితం కావాలన్నారు. దువ్వూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతి సమగ్రత భారతీయతత్వంతోనే సాధ్యమన్నారు. బండారు అయోధ్య రామయ్య, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

17వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,17 సెప్టెంబర్ 2024




# ఏకాగ్రతతో పరిశ్రమిస్తేనే ఉన్నత విజయాలు

**'శ్రీఅగస్త్య' అవగాహన సదస్సులో జెఎన్టియుకె ఉపకులపతి**








**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో:**

విద్యార్థి అటు తరగతి గదిలో గాని, ఇటు ఆయా పాఠ్యాంశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధించే అంశాలను ఆకళింపు చేసుకుని ఏకాగ్రతతో పరిశ్రమించినపుడే ఉన్నత స్థాయికి చేరేందుకు మార్గం సుగమమవుతుందని జెఎన్టియుకె ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక ఎన్ఎఫ్ఎసిఎల్ రోడ్డులో గల జి–కన్వెన్షన్ హాలులో సోమవారం ఉదయం శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'బికమింగ్ ఏ జీనియస్' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొనగా సంస్థ డైరెక్టర్ డి.ఎన్.రావు సదస్సుకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమలో తమను ప్రశంసించుకున్నప్పుడే మనిషిలో ఒక ఆత్మవిశ్వాసం కలుగుతుందని, అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను నిరంతరం ప్రోత్సహిస్తూ ఉత్సాహపరిచినపుడే వారిలో సానుకూల దృక్పథం ఏర్పడి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ప్రపంచానికి పరిచయం అవుతారన్నారు.

విజయానికి ముందు వినయం ఉంటుందని,అలాగే పతనానికి ముందు పొగరు ఉంటుందని,వినయంతో ఉన్నవారు ముందుకు దూసుకువెళ్తారన్నారు. ప్రపంచానికి భారతదేశం విశ్వ గురువు అని, విదేశాలలోని విద్యార్థులకు సైతం అక్కడి ప్రభుత్వాలు భారతదేశానికి వచ్చేందుకు వీసా లేకుండా అనేకదేశాలు అనుమతులు ఇస్తున్నాయన్నారు. వేదాలు, ఉపనిషత్తులు సారాంశమే నేడు భారత యువతను విజ్ఞానగనిగా రూపొందించిం దన్నారు. కని పెంచిన తల్లిదండ్రులను గౌరవించాలని, వారిని తమకు తత్తవేత్తగాను, మార్గదర్శిగాను తీసుకున ముందుకు సాగడం ద్వారా విజయపథంలో దూసుకువెళ్ల వచ్చునన్నారు. శ్రీ అగస్త్య మహాముని గొప్పతనాన్ని తెలిపి ఆ పేరుతో ఏర్పడిన శ్రీ అగస్త్య విద్యాసంస్థలు అనతికాలంలో సాధించిన విజయాలను ఆయన అభినందించారు. అనంతరం ఐఐటి, ఎన్ఐటి, నీట్, ఏపి ఎంసెట్లలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉన్నత విద్యాసంస్థలలో సీట్లుసాధించిన విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్,వైస్ ప్రిన్సిపాల్స్, టీచింగ్&నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ సినిమా రోడ్ కోటయ్యరెడ్డి వీధిలో గత 46సంవత్సరాలుగా వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర ఆలయం నందు గణపతి నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొసన అప్పారావు రెడ్డి మాట్లాడుతూ తమతల్లి గారైన కొసనరాజుతల్లి జ్ఞాపకార్థం విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. అప్పటి నుండి స్వామి వారు నిత్యధూపదీప నైవేద్యాలు అందుకుంటున్నారని తెలిపారు.

స్థానికులు మాట్లాడుతూ గత46సంవత్సరాలుగా స్వామివారి గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారంనిమజ్జనకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొసన అప్పారావురెడ్డి దంపతులు, మేరేటి శ్రీనివాసరావు సుధారాణి దంపతులు, అంగర సత్తిబాబు దంపతులు, సాధనాల కృష్ణ దంపతులు, రాంబుడ్డి పాపారావు దంపతులు, ఉప్పాడ గాంధీ దంపతులు, రంగాల రాజు దంపతులు, బాకి వెంకటరమణ దంపతులు, వెంకటేష్, వీరబాబు, ధనబాబు, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు

**తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త**
**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కాకినాడ నగరంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ముందుగా మత గురువు ఇమామ్‌కు సాలువ వేసి సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని, మహమ్మద్ ప్రవక్త గారి బోధనలతో ప్రతి ఒక్కరూ సాటివారి పట్ల ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ భావనలతో ఉన్నప్పుడే ప్రవక్త కోరుకున్న శాంతియుత సమాజం నెలకొంటుందిని ఆ దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ నాయకులు ఎస్.కె. రహీమ్, ఎం.డి. అన్సర్, ఎం.డి.ఖాన్,ఎం.ఎ. తాజుద్దీన్, అశ్రీఫ్ అలీ, ఎం.ఎ. సయిద్, సయ్యద్ అలీ, ఎం.డి. కస్మూర్, అన్వర్, జారుల్లా ఖాన్, కరీముల్లా, జమీల్,బషీర్,ఖాదర్ వలీఖాన్,ఇమామ్ సాహెబ్, పైసల్, మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీచే బెంచీలు వితరణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బోటు క్లబ్ ఉద్యానవనంలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ వాకర్స్ సౌలభ్యం కోసం బెంచీలు సమకూర్చారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఉద్యానవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నానాజీ దృష్టికి బెంచీలు సమకూర్చమని కోరడం జరిగిందన్నారు.

దానిపై వెంటనే వారు స్పందించి తప్పక బెంచీలు సమకూరుస్తానని హామీని ఇచ్చారని అన్నారు.ఆహామీని నిలబెట్టు కుంటూ బెంచీలు సమకూర్చారని వాకర్స్‌కు, పార్కు సందర్శకులకు ఇవి ఎంతో ఉపయుక్తమని అడబాల తెలిపారు.
వాకర్ వై.కృష్ణ బెంచీలను ప్రారంభించి మిఠాయిలుపంచిపెట్టారు.
ఈకార్యక్రమంలో పోతుల బాబురావు, ఐరెడ్డి వెంకట రావు, పోతుల వెంకటరమణ తదితర వాకర్స్ పాల్గొన్నారు.

# 'గురుకుల' బాలికల ఘటనపై విచారణకు ఆదేశం

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థులపై వేధింపులు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనలపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వెంటనే స్పందించి రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ. జాన్ రాజును ఎంక్వైరీ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధి కారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం గిరిజన సం క్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులపై ప్రిన్సిపాల్ జి.ప్ర సూన వేధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన తన దృష్టికి రావడం జరిగిందని పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ.జాన్ రాజును ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్‌పై దర్యాప్తులో తప్పు అని రుజువు అయిన వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# పంచాంగ కర్తకు సన్మానం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీవీరేశ్వర స్వామి దేవస్థానం అనుసరించే పంచాంగకర్తను ఆదివారం ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. పూర్వం నుండి పొడగట్లపల్లి గ్రామం బ్రహ్మశ్రీ పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్య శాస్త్రి సిద్ధాంతి వారి పంచాంగం దేవస్థానం అనుసరిస్తోంది. ఆపంచాంగం బట్టినిత్యకళ్యాణ సంభం దించి తారాబలాలు, ముహుర్తాలు,శుభకార్యాలు నిర్ణయి స్తారు. నిత్య కల్యాణ ముహుర్తాలు ద్వారా భక్తులకు అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. ఇందులో భాగంగా 2025 సంబంధించి పంచాగాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి వారికి అందజేశారు. అనంతరం స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణ అధికారి బి.వీరభద్రరావు,అర్చకులు, స్వస్తివాచకులు నాగాభట్ల రవి శర్మ పాల్గొన్నారు.

# శృతి మించిన క్రమశిక్షణ !

**ఆసుపత్రి పాలైన విద్యార్థినులు – గురుకులంలో గుంజీలు తీయించిన ప్రిన్సిపాల్**
**– విచారణకు ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో ఆదేశాలు**







**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏపీఆర్‌జెసి (బాలికలు) జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో క్రమశిక్షణ పేరుతో ప్రిన్సిపాల్ గుంజీలు తీయించడంతోసుమారు100విద్యార్థులుఆసుపత్రి పాలయ్యా రు. నడవలేని పరిస్థితుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో వారిని సోమవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గత శుక్రవారం నుంచి విద్యార్థులను ప్రిన్సిపాల్ క్రమశిక్షణ పేరుతో దండించడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మట్ల వాణిశ్రీకు విషయం తెలుసుకుని మీడియా దృష్టికి తీసుకురావడంలో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది. శుక్రవారం ఉదయం 6:30 గంటలకు 320 మందితో 100 గుంజీలు, శనివారం ఉదయం 11గంటలకు 100మందితో 160గుంజీలు తీయం చారని తెలిపారు.తక్షణమే గురుకుల బాలికలకళాశాల ప్రిన్సిపాల్, బాధ్యులపైచర్యలు తీసుకోవా లని లోతా.రామారావు, మట్ల.వాణిశ్రీ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లిరెడ్డి,శాంతిరాజు డిమాండ్ చేశారు.రంపచోడవరం హాస్పటల్లో చికిత్సపొందుతున్న కళాశాల విద్యార్థులను పరామర్శించిన సీపీఎంజిల్లా కార్యదర్శి బొప్పెన్న కిరణ్...రంపచోడవరం ఏపీ.ఆర్.ఎస్. (బాలికల) కళాశాలలో జరిగిన సంఘటనపై ఐటిడిఏ (పిఓ) విచారణ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపట్ల అమానుషంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై తక్షణ మే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నడవలేకుండా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. గిరిజన హాస్టల్స్‌లో, కళాశాలలో ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో సిపిఎంజిల్లాకార్యదర్శివర్గసభ్యులు లోతా.రామా రావు, మట్ల వాణిశ్రీ ఉన్నారు.

**ఇబ్బందులకు గురి చేస్తే సహించేదే లేదు...ఎమ్మెల్యే శిరీష దేవి**

అస్వస్థతకు గురైన విద్యార్థినులను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించారు.రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పీ.ఈ.టి లు సుమారు 60 నుంచి 70 మంది విద్యార్థినులకు గుంజీలు తీయించడంతో అస్వస్థతకు గురై రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించి, విద్యార్థుల ఆరోగ్యంపై డాక్టర్లతో మాట్లాడడం జరిగింది.ఈసందర్భంగాఎమ్మెల్యే కళాశాలను సందర్శించి, కాలేజీ విద్యార్థినిలతో మాట్లాడడం జరిగింది. విద్యార్థినిలు ప్రిన్సిపాల్ మరియు పిఈటిలు చాలాఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆప్రిన్సిపాల్ ను కళాశాల నుంచి తీసివేయాలని ఎమ్మెల్యేతో వాపోయారు. విద్యార్థిని లతో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ అందరూ ధైర్యంగా ఉండాలని ఈవిషయంపై ఐటిడిఏప్రాజెక్టు అధికారిగారితో మాట్లాడానని జరిగిన సంఘటనపై ఎంక్వైరీ చేసి,వారిపై చర్యలు తీసుకునే విధంగా చూస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.విచారణ అధికారిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారిజాన్‌రాజ్‌ను నియమించారు.

# ఘనంగా మహ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు



**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకను అంబాజీపేట అంజుమనే ఇందాదుల్ ముస్లిమీన్ మసీదు వద్ద కమిటీ అధ్యక్షులు ఎండీ. రఫీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ప్రవక్త జయంతి వేడులకను నిర్వహించారు. మసీదు వద్ద మస్లీం సోదరులంతా కలిసి ప్రార్ధనతో ప్రారంభించారు. అనంతరం మహ్మద్ ప్రవక్త జీవిత కథలు, పవిత్ర ఖురాన్లో పేర్కొన్న విధంగా భోధించామన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేయడం, పేదలకు విరాళాలు, సాయం చేయడం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎం.డీ.రఫీ, కార్యదర్శి గౌస్ మోహిద్దీన్, కరీముల్లా, ఇబ్రహీం, సురాజ్, ఇస్మాయిల్, కరీం తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సీపాని జోత్స్న మాధురి D/o ఎస్.గోపి అను నేను పేరు మార్చుకున్నాను. నా ఆధార్ నెంబరు 5491 2942 0036. ఇకపై నా పేరు సీపాని ఇషాగా పిలువబడతాను.

సీపాని ఇషా, D/o ఎస్.గోపి
7-44, నిమ్మలపేట, కెనాల్ ఎదురుగా, వుండి,
వుండి మండలం, పశ్చిమ గోదావరి - 534 199

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం,
17 సెప్టెంబర్ 2024
2

# నేటినుంచి స్వచ్ఛతా హీ సేవ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో ఈనెల 17 నుంచి అక్టో బరు 2 వరకూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పురపాలక కమిషనర్ కె.వి. పద్మావతి తెలిపారు. దీనిలో భాగంగా మంగళ వారం ఉదయం 10గం పట్టణంలోని మున్సిపల్ సెంటర్లో మానవహారం, సామూహిక పారిశుధ్య కార్యక్రమాలు, ప్రతిజ్ఞ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నన్నారని కమిషనర్ తెలిపారు.

# ఆశీర్వాదకారంగా స్త్రీల రిట్రీట్



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో కుటుంబాలకు ఆశీర్వాదకరంగా ఒకరోజు స్త్రీల రిట్రీట్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి స్త్రీల సమాజం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ క్రాస్ ప్రేయర్ మినిస్ట్రీస్ వర్తమానికురాలు సుమలత, హెూలీ వింగ్స్ టీమ్ వ్యవస్థపాకురాలు మహేల ఎలిజబెత్ లు విచ్చేసి దైవ వార్తమానాన్ని, సాక్ష్యలను, ఆరాధన జరిపించారు. ప్రార్థన జీవితాలను మారుస్తుందన్నారు. ప్రార్థన మన జీవితాల్లో అద్భుతాలు చూపిస్తుందని అందుకే ప్రతి కుటుంబంలో నిత్యం ప్రార్థన ఉండాలన్నారు. కాగా రేట్రీట్ లో పాల్గొన్న స్త్రీలకు బైబిల్ క్విజ్ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి స్త్రీల సమాజ నాయకులు జి అన్నపూర్ణ, హెలీనా, యు లక్ష్మి, బివి శ్రీలక్ష్మి, పి కుసుమ, జె జ్యోతి, బి ఇవామని, ఐ అనిత రోజ్, పి లావణ్య, ఎ శ్యామాల, సంఘ దైవజనురాలు రెవ. అరుణ కిరణ్ కుమార్, సుమారు 5వందల మంది అన్ని సంఘాలకు చెందిన స్త్రీలు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తులతో భయం భయంగా...

**- శ్రీ పాద ఆలయం వద్ద ఇరుకు సందుల్లో బహుళ అంతస్థుల నిర్మాణాలు**
**- పక్క భవనాలపై వాలిపోతున్న నూతన భవనాలు**
**- ఆటో కూడా వెళ్లలేని చోట ప్రమాదం వస్తే ఫైర్ ఇంజన్ ఎలా వెళ్తుందో...**
**- పైకం ఇస్తే... జీ2 మించి పై అంతస్తులకు అనుమతులు**
**- భవన యజమానికి నోటీసులు జారీ చేసిన అధికారులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అత్యంత ప్రసిద్ధిగాంచిన పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం ప్రతిష్టను దిగజార్చేలా... కొంతమంది అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తుండడం, ఆ అక్రమార్కులకు పిఠాపురం మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక అధికారి చెయ్యి తడుపుకుని సహకరిస్తుండడం భక్తులకు పిఠాపురం ప్రజలకు శాపంగా మారిందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు గుట్టు చప్పుడు కాకుండా సాగిన ఈ వ్యవహారం... ఇప్పుడు నిర్మాణంలో ఉండగానే... పక్కకు వాలిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాల వ్యవహారంతో బయటపడింది. పిఠాపురం మున్సిపల్ పరిధిలోని భవనాల నిర్మాణాలు కేవలం జి ప్లస్ టు లను మాత్రమే నిర్మించాల్సి ఉంది. అంతకుమించి మరొక అంతస్తు నిర్మించాలంటే అనేక రకాల అనుమతుల పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

కానీ అవి ఏమీ లేకుండా... అనుమతి పత్రాలకు బదులు నోట్ల పత్రాలు సమర్పిస్తే... నిబంధనలతో పని లేకుండా ఎన్ని అంతస్తులైనా ఎంచక్కా నిర్మించుకోవచ్చన్నది బహిరంగ రహస్యంగా మారింది. పిఠాపురం శ్రీపాద వల్లభ ఆలయం చుట్టుపక్కల కనీసం ఆటో కూడా వెళ్లలేని ఇరుకు వీధులలో ఐదంతస్తుల భవనాలను సైతం అవలీలగా నిర్మించడం వెనక భారీ ఎత్తున సొమ్ములు చేతులు మారాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎటువంటి నిబంధనలు పాటించకుండా, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా భారీ బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో... అవి ఇంకా నిర్మాణం పూర్తికాకుండానే వాలి పోవడం ఆందోళన కలిగించే అంశం. శ్రీ పాద ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి మరియు సుదూర ప్రాంతాల నుంచి నిత్యం వేలాదిమంది భక్తులు శ్రీపాద వల్లభ ఆలయానికి వస్తుంటారు. ఆలయానికి వచ్చే భక్తుల అవసరతను ఆసరాగా చేసుకున్న కొంతమంది అక్రమార్కులు నివాస గృహాలను అద్దె గృహాలు (లాడ్జిలు) గా మార్చివేసి భారీగా అద్దెలు వసూలు చేస్తూ... భక్తులను నిలువు దోపిడీ చేస్తుండడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణంలో ఉన్న భారీ భవనం పక్కకు వాలిపోయి కూలడానికి సిద్ధపడంతో... ఆ భవనం పక్కనే ఉన్న మరో భవన యజమాని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై స్పందించిన అధికారులు పక్కకు వాలిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న భవన యజమానికి నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జీ౦3 భవనం నిర్మించారని, ప్రస్తుత భవనం పక్కకు వాలిపోయినట్లు గుర్తించామని, ఆ భవనం పడిపోయిన ఎడల ఆస్తి మరియు ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉన్నదని నోటీసులో పేర్కొన్నారు. నిబంధన విరుద్ధంగా నిర్మించిన మూడవ అంతస్తును తొలగించి, భవన నిర్మాణ పటిష్టత విషయమై కాకినాడ జేఎన్టీయూ వారి నుంచి నిర్మాణ పటిష్టత



ధ్రువీకరణ పత్రాన్ని ఈ నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా అందజేయాలని నోటీసులో పేర్కొన్నారు. కానీ అధికారుల నోటీసులు పట్టించుకోకుండా... ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారి సలహా మేరకు కేవలం పై అంతస్తులు మాత్రమే తొలగించి చేతులు దులుపుకునేందుకు (తెరవెనక మరోసారి పావులు కదుపుతూ...) సిద్ధపడుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటన బయటపడడంతో... పిఠాపురం టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారుల చేతివాటం పట్టణ పరిధిలోని మరిన్ని భవనాల బహుళ అంతస్తులను పరిశీలిస్తే అవగతవుతుంది. ఎవరు ఎలా పోతే మాకేంటి? మా చేయి తడుస్తుంది అన్న రీతిలో, ఎటువంటి అనుకోని సంఘటన జరిగినా... ఫైర్ ఇంజన్, పోలీస్ మరియు ఇతర వ్యవస్థలు కూడా సులువుగా ప్రవేశించలేని ఇరుకు వీధులలో అక్రమ భవనాలకు లభించిన అనుమతులపై దృష్టి సారించాలని, చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే ముందుగానే మేల్కొంటే మంచిదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రసిద్ధిగాంచిన శ్రీపాద శ్రీ వల్లభ ఆలయం చుట్టుపక్కల ఇరుకు సందుల్లో నిర్మించిన భారీ బహుళ అంతస్తులపై, భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు... దృష్టి సారించాలని పిఠాపురం పట్టణ స్థానిక ప్రజలు మరియు భక్తులు కోరుతున్నారు.

## విలీన గ్రామాలకు మోక్షం ప్రసాదించు విఘ్నేశ్వర!!

**- నిమజ్జనం సందర్భంగా కాకినాడ రూరల్ గణేశ మండపాల్లో ప్రత్యేక పూజలు చేపట్టిన యువకులు**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడలో విలీనం చేసిన 8 గ్రామాలకు మోక్షం ప్రసాదించాలని రూరల్ లోని గణేశ మండపాల్లో స్థానిక యువకులు ఫ్లెక్సీ ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు జరిపించి నిమజ్జనం ఊరేగింపులు నిర్వహించారు. కార్పొరేషన్ స్వాధీనం చేసుకున్న దస్త్రాలు వెనక్కి తెచ్చిన కారణంగా విలీనంలో సాంకేతిక విఘ్నం ఏర్పడిందని తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్య పేట, వాకలపూడి, వలసపాకల, స్వామినగర్, టీచర్స్ కాలనీ మున్నగు 8 అర్బన్ గ్రామాలు పంచాయితీ పాలన నుండి వేరుపడి త్రిశంకు స్వర్గంలో 13 ఏళ్లుగా కొట్టుమిట్టాడుతున్న అవాంతరాలను తొలగించి కార్పొరేషన్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని వేడుకున్నారు. అనంతరం సిటీ వినాయక సాగర్ చొల్లంగి చిన్న కాశీ రేవు రూరల్ బీచ్ ఇంద్రపాలెం కళింగల్లో నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ 8 గ్రామాల యువకులు విలీనంపై వినూత్నంగా విఘ్నేశ్వరునికి విన్నపాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 8 గ్రామాల నుండి 4 వేల పోస్టుకార్డులు ప్రజాసంతకాలతో ముఖ్యమంత్రికి వెళ్ళాయన్నా రు. ఆఖరి వారంలో సిటీ రూరల్ ఉమ్మడి సదస్సు నిర్వహించి అక్టోబర్ మొదటి వారంలో బైక్ ర్యాలీ ద్వారా సిఎం క్యాంపు కార్యాలయానికి విలీన గ్రామాల సాధన సమితిగా వెళ్లి కలుస్తామని తెలియజేసారు.

# బస్ షెల్టర్ ప్రారంభం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** భీమేశ్వర స్వామి ఆలయం వెళ్లే కాలువవంతన ఐరన్ బ్రిడ్జి సమీపంలో దాత ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ప్రారంభించిన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఆలయ ఈవో నీలకంఠం, మాజీ భీమేశ్వర ట్రస్ట్ బోర్డు చైర్మన్ కంటే జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన ఇంచార్జ్ తుమ్మల రామస్వామి బాబు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, వల్లూరి దొరబాబు, గోలి దొరబాబు, కర్రీ వెంకటరమణ, కోటిపల్లి శ్రీనివాసరావు, నిమ్మకాయల కిరణ్ కుమార్, చాగంటి గోపాలకృష్ణ, తాతపూడి అరుణవంశి తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పార్టీ వెన్నంటే ఉన్న వ్యక్తులు "పిల్లి"దంపతులు

**- కూటమి ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి... మంత్రి సుభాష్**
**- ఎమ్మెల్యే "పంతం"తో ఎటువంటి విభేదాలు లేవు... "పిల్లి" స్పష్టీకరణ**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** పార్టీ కష్ట కాలంలో కూడా ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని నిత్యం ప్రజల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీ వెన్నంటే "పిల్లి" దంపతులు వున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ వలసపాకలలోని నియోజక కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి నివాసంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి పిల్లి దంపతుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మంత్రి సుభాష్ ను శాలువతో సత్కరించారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు గ్రామాలవారీగా నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యి నియోజకవర్గంలోని సమస్యలను తెల్సుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పాత్రికేయులతో మాట్లాడుతూ... ప్రతి కుటుంబంలో గొడవలు ఉన్నట్టే నియోజవర్గంలో కూడా చిన్నచిన్న సమస్యలు ఉంటాయని అవి తమదృష్టికి వచ్చాయని, ఆయా సమస్యలను వెనువెంటనే పరిస్కారం చేసే దిశగా పిల్లి దంపతులను కలవడం జరిగిందన్నారు. తెలుగుదేశం, జనసేన ఐక్యతను విడదీసే విధంగా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందరు ఒకే పడవలో కలిసి ప్రయాణం చేసే విధంగా కృషి చేస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కోఆర్డినేటర్ పిల్లిసత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కూటమి ఐక్యతను దెబ్బతిసే విధంగాకొంతమందిప్రత్యర్థులు ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, తమకు గాని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీకి గాని ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవన్నారు. తమ ఆహ్వానం మేరకు మంత్రి సుభాష్ తమ నివాసానికి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ఐక్యతతో పరిపాలన చేస్తున్నారో అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో కలిసి పనిచేసే విధంగా వారు భవిష్యత్‌లో నిర్ణయం తీసుకుంటారని దానిని తాము తూచతప్పకుండ పాటిస్తామని తెలిపారు.ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణేష్డు



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకున్న గణనాథుడుని సోమవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేర్చారు. ఆలమూరు మండలం శ్రీ అభయా ఆంజనేయ అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్లో కమిటీ వారు ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని భారీ ఊరేగింపుతో తూర్పు డెల్టా ప్రధాన కాలువలలో గంగమ్మ ఒడికి చేర్చారు. అలాగే మండలంలో గల చెముడులంక, చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం, జొన్నాడ, ఆలమూరు వంటి గ్రామాల నుండి భారీ ఊరేగింపుతో గణనాథుడిని పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖ వారు గుర్తించిన కాలువ రేవుల్లో గణేష్ నిమజ్జనం నిర్వహించారు. అలాగే నిమజ్జనం సమయంలో ఆయా రేవులు వద్ద రెవెన్యూ, పంచాయతీ శాఖలకు సంబంధించిన సిబ్బంది ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గస్తీ నిర్వహించారు.

## భాధితులను పరామర్శించిన బిజెపి అధ్యక్షుడు యళ్ల దొరబాబు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పట్టణం రావుల చెరువు గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి కిమ్స్ హాస్పిటల్, ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు పరామర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి, ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్‌తో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని కోరారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద కారణాలను విచారణ చేయాలని అధికారులను కోరారు. అనంతరం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు ఆర్వి నాయుడు, అమలాపురం అసెంబ్లీ కో-కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఏడిద శ్రీను, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర గౌడ్, మెడికల్ సెల్స్ జిల్లా కన్వీనర్ కల్లకూరు గోపి, బిజెపి మత్స్యకార సెల్ జిల్లా అధ్యక్షులు ఓలేటి పరమేష్, రేఖడి వర్మ, అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయి, యువమోర్చా నాయకులు గణాల సాయి, అల్లవరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కట్ట నారాయణమూర్తి, గుడాల పుల్లయ్య శెట్టి, కట్ట జనార్ధనరావు, బొచ్చు ప్రభాకర్, అమలాపురం టౌన్ విస్తారక్ తదితరులు పాల్గొన్నారు.

# జంపన సుమన్ వర్మ జన్మదిన సందర్భంగా మెగా ఉచిత మెడికల్ క్యాంపు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, సింగరాయపాలెం గ్రామం లిజంపన సూర్యనారాయణరాజు మెమోరియల్ జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ లయన్ జంపన సుమన్ వర్మ జన్మదిన సందర్భంగా వారి సహకారంతో మరియు అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కిమ్స్ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు హాజరవడం జరిగింది. జంపన సూర్యనారాయణ రాజు మెమోరియల్ జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ లయన్ జంపన సుమన్ వర్మ మాట్లాడుతూ ఇకనుండి పరిసర గ్రామాల్లో ఎటువంటి మెడికల్ సహాయం కావాలన్నా జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించి ఉచిత సేవలందిస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, ఉప్పలగుప్తం మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మినారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అశెట్టి ఆదిబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వేణుగోపాలరావు మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రావుల చెరువు పేలుడు ఘటనవిచారకరం - మంత్రి వాసంశెట్టి సుభాష్





అమలాపురం,మేజర్‌న్యూస్ : స్థానిక రావుల చెరువులో దురదృష్టవ శాత్తు గ్యాస్‌సిలిండర్ లీక్‌తో బాణాసంచా పేలుడు సంభవించడం విచారకరమని రాష్ట్రకార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సు భాష్ పేర్కొన్నారు. సోమవారం పేలుళ్ల గాయపడిన క్షతగాత్రులను స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో మంత్రి పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను వైద్యుల ద్వారా ఆరా తీసి క్షతగాత్రులను ఆయన స్వయంగా పరిశీలించి ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రేలుడు వల్ల పెద్దగా సమీపంలో ఉన్న శ్రీరాములవారి కరుణా కటాక్షంతో పెద్దగా ప్రాణనష్టం సంభవించలేదని మంత్రి పేర్కొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్య బృందానికి మంత్రి సూచించారు. భవనంలో ఉన్న ఏడుగురు గాయాల పాలయ్యారని, ఒక మహిళ కాలు విరిగి తీవ్రంగా గాయాలు పాలైందని తెలిపారు. బాణాసంచి తయారీ కు సంబంధించి లైసెన్సులు లేనివారిపై కఠినమైన చర్యలు గైకొనడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

అనంతరం రావులచెరువు 30వ వార్డు నందు పేలుడు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండే కోనసీమ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. దీపావళి, దసరా, వినాయక చవితి పండగలను పురస్కరించుకుని తక్కువ మోతాదులో బాణాసంచా తయారు చేసినా, గ్యాస్ సిలిండర్లు ప్రభావంతో దీని తీవ్రత మరింత పెరిగి భవనం నేలమట్టం అవడం జరిగిందని, 150 మీటర్లు దూరం వరకు భవనాలు అద్దాలు కంపించడం, 100 మీటర్ల దూరంలో భవనాలు ప్రేలుడు దాటికి దెబ్బతినడం జరిగిందన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిగా లైసెన్సులు కలిగి, ఇళ్ల మధ్యలో కాకుండా గ్రామ శివారు ప్రాంతంలో బాణాసంచా తయారీ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇళ్ల మధ్యలో బాణాసంచా తయారీ కేంద్రాలు నెలకొల్పితే చుట్టూ ఉన్న ప్రజలు జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని మంత్రి స్థానిక ప్రజానీకానికి సూచించారు. క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా పూర్తిగా వైద్య సహాయం, కోల్పోయిన గృహాలకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం స్థానిక స్త్రీ నిధి ఆసుపత్రి నందు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న 23 ఏళ్ల అమ్మాయి ఆరోగ్య ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అలరించిన జేపీఎఫ్ యూత్ యూత్ మీటింగ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం ముక్కామల జేపీఎఫ్ చర్చి ప్రాంగణంలో సెప్టెంబర్ 16వ తేదీ సోమవారం స్థానిక ఫాస్టర్ మోషే అధ్యక్షతన నిర్వహించిన యూత్ మీటింగ్‌కు చుట్టుపక్కల మండలాల నుండియవనస్తులు భారీగా తరలివచ్చారు జీవితాన్ని పరీక్షించుకోవడానికి బ్రతుకులను మార్చుకోవడానికి స్వచ్ఛమైన వాక్యాన్ని వినడానికి స్వచ్ఛందంగా మీటింగ్నకు రావడం జరిగినది. దైవజనుడు కుమారుడు డేవిడ్ బ్రైనడ్ ఆరాధనను నడిపింపగా ముఖ్య ప్రసంగీకులు రవి విన్సెంట్ శక్తివంతమైన సందేశాన్ని అందించగా దేవుని సన్నిధిని అనుభవింపచేశాయి. ఎన్నో విలువైన సత్యాలుతెలుసుకున్నారు శ్రేష్టమైన తీర్మానాలు పాత రోత జీవితాలను విడిచి నూతనమైన జీవితాన్ని గడపాలని యవనస్తులు తీర్మానం తీసుకున్నారు.అనంతరం బైబిల్ నందు నిర్గమకాండంపైచి పరీక్ష నిర్వహించడం జరిగినది.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆకర్షణీయమైన నగదుతో కూడినబహుమతులు మరియు కామన్ ప్రైజులు పొసైన వారికి ఇవ్వడం జరిగినది. సిరివెళ్ల హనుక్ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా పిట్ట చినబాబు అండ్ టీం సంగీతం అందించాయి. ఈ కార్యక్రమంలో జె పిఎఫ్ చర్చ్ సంఘ విశ్వాసులు పాల్గొనడం జరిగినది.

## టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రానికి ప్రతిపాదనలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మార్పు చేసెందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ శాన్మోహన్ కు ప్రతిపాదనలు పంపెందుకు అఖిలపక్ష సమావేశం తీర్మానం జరిగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పట్టణ పరిధిలోని అఖిలపక్ష సమావేశం తహసీల్దార్ కే చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సామర్లకోట మండలంలో పోలింగ్ స్టేషన్‌ను ఖరారు చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

గతములో పాత తహశీల్దార్ కార్యాలయం అయిన ప్రస్తుత 5వ సచివాలయంను పోలింగ్ కేంద్రంగా ఉపయోగించే వారమన్నారు. అయితే ప్రస్తుతము అది కొంత శిథిలావస్థకు చేరినందున, దాని స్థానంలో కొత్తగా ఎంపీడీఓ కార్యాలయంలోని హాలును పోలింగ్ కేంద్రంగా ప్రతిపాదించడం జరిగింది. ఆ ప్రతిపాదనకు హాజరైన అఖిల పక్షం సభ్యులందరూ తమ అంగీకారాన్ని తెలియజేసి నందున దానిని జిల్లా కలెక్టర్ కు ఆ ప్రతిపాదనలు పంపించనున్నట్టు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. అఖిలపక్ష నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, తోటకూర శ్రీనివాస్, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, విత్తనాల వెంకటరమణ, పిట్టా జానకి రామారావు, సరోజ వాసు, తాటికొండ అచ్చిరాజు బాబ్జి, పెడిరెడ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** బలహీనవర్గాలకు చెందిన ఒక సామాజికవర్గం వారి కుటుంబాలు ఈ ప్రమాదంలో స్వర్వం కోల్పోయారని వారిని ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. ఆయన క్షతగాత్రులను పరామర్శించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పలువురు గాయాలు భయానకంగా ఉన్నాయన్నారు. బాధతులకు ప్రభుత్వం పూర్తి భరోసా ఇవ్వాలని ఆయన కోరారు.

## ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారతరత్న, పండితుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశపు ఇంజనీరు, మరియు బ్రిటిష్ ప్రభుత్వపు కింగ్ జార్జ్ నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదు పొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను, పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ మరియు ఏ సిటీ సైన్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి, విశ్వేశ్వరయ్య చేసిన సేవలను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సైన్స్ సెంటర్ నిర్వాహకులు మరియు పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ మరియు పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు కూని రెడ్డి అరుణ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి గురించి అనేక విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్లమో పాలిటెక్నిక్ విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్ కార్యాలయంలో పోడియం తొలగింపు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : అధికారులు, ప్రజలతో సమాన మేనని, స్నేహపూర్వకంగా పరస్పరం మెలగా లని, ఈ క్రమంలో పోడియంలు, సింహాసనం లాంటి కుర్చీలు అవసరం లేదని శనివారం ఉన్న తాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ కూర్చునే పోడియానికి ఉన్న ఎరుపు రంగు వ స్త్రాన్ని, సింహాసనం లాంటి దర్బారును, తొలగించారు. జిల్లా రిజిస్ట్రార్ పి.రామ లక్ష్మి పట్నాయకు సూచనలు మేరకు సబ్ రిజిస్టార్లు సాధారణ ఎత్తులోనే కూర్చుని రిజిస్ట్రే షన్లు చేయాలని ఆదేశాల అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

# ఘనంగా మల్లేశ్వరం బొజ్జ గణపయ్య నిమజ్జనం

### – ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

**పెరవలి, మేజర్ న్యూస్ :** గత పది రోజులుగా గణపతి బప్పా మోరియా మంగళ మూర్తి మోరియా అంటూ భక్తుల నినాదాలు భజనలు కోలాటాలు భక్తుల కీర్తనలు మధ్య పూజలు అందుకున్న మల్లేశ్వరం గ్రామంలో నెలకొన్న ఏకైక వినాయక మండపంలోని వినాయకుడు వశిష్ట గోదావరిలో నిమజ్జనానికి బ్యాండ్ మేళాలు భాజాభాజంత్రీలు కోలాటాల మధ్య తరలి వెళ్లాడు. అయితే ఈ సంవత్సరం ఈ నిమజ్జోత్సవానికి ఒక ఆత్మీయ విశిష్ట అతిథి వంక రవీంద్రనాథ్ రావడం గ్రామస్తులను భక్తులను చాలా ఆనందపరిచింది. మల్లేశ్వరం గ్రామానికి ఆత్మబంధువుగా చెప్పుకునే మాజీ శాసనసభ్యులు వంక సత్యనారాయణ కుమారుడు ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్ రవళి స్పిన్నర్స్ అధినేత మల్లేశ్వరం గ్రామంలోని ఎస్వీఆర్ స్పిన్నర్స్ అధినేత ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ఈ నిమజ్జన ఉత్సవ ఊరేగింపులో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడంతో స్థానిక యువకుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. ఉత్సవాలలో



పాల్గొన్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో సెప్టెంబర్ 16వ తేదీ సోమవారం గణపతి నిమజ్జనం ఆద్యంతం కోలాహలంగా ఘనంగా జరిగింది. చాలా గ్రామాలకు భిన్నంగా మల్లేశ్వరం గ్రామంలో ఒకే వినాయక మండపం ప్రతిష్టించి అందరూ పూజలు చేస్తుంటారు. అయితే అన్న సమారాధన విషయానికి వచ్చేసరికి మూడు వర్గాల వారు మూడు రోజులు వరుసగా అన్న సమారాధనలు నిర్వహిస్తూ ఉంటారు. గత కొన్నేళ్లుగా వస్తున్న ఈ అనవాయితీ ప్రకారం సెప్టెంబర్ 14వ తేదీ శనివారం మేడిచర్ల బుజ్జి వర్గం ఆధ్వర్యంలో తొలి అన్న సమారాధన ఘనంగా జరిగింది తదుపరి సెప్టెంబర్ 15వ తేదీ నేదునూరి గంగరాజు బొలిశెట్టి పట్టాభి ల వర్గానికి చెందిన వారి ఆధ్వర్యంలో రెండవ రోజు అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది సెప్టెంబర్ 16 వ తేదీ పాములపర్తి కృష్ణమూర్తి వర్గానికి సంబంధించిన వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇలా మూడు వర్గాలు వారు ఒకే మండపంలో గణపతిని పూజించి మూడు రోజులు అన్న సమారాధనకార్యక్రమాలు చేసినా ఏ చిన్న గొడవ అపశృతి లేకుండా నాయకుల సంయమనం భక్తుల ఆనందోత్సవాలు మధ్య సంతోషంగా వినాయక సవితి వేడుకలు గణపతి నిమజ్జనం వేడుకలు జరుపుకోవటం ఒక్క మల్లేశ్వరం గ్రామానికే సొంతం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాములపర్తి కృష్ణమూర్తి వైస్ సర్పంచ్ మేడిచర్ల బొజ్జి మాజీ ఎంపీటీసీ ఆకుల వెంకటేశ్వరరావు సంకు ప్రభాకర్ రావు మేడిచర్ల బాబి సహా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శిథిలం అవుతున్న కాజువే మర్మత్తులు తక్షణమే చేపట్టండి

### – మాజీ జడ్పిడిసి బుజ్జిచిన్నాలమ్మ



**రాజవోమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని మారేడుపాక పంచాయతీకి చెందిన ఉర్లాకలపాడు నుండి జి శరభవరం వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా మారిన కాజువేకు తక్షణమే మరమత్తులుచేపట్టాలని మాజీ జడ్పిడిసి కోసూరి బుజ్జి చిన్నాలమ్మ కోరారు. బి టి రోడ్ లో కాలువపై నిర్మించిన కాజువే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజువే తూరలుకు అప్రోచ్ కు మధ్య మట్టి కొట్టుకుపోయి కాజువే సిమెంట్ రోడ్డు కృంగిపోయిందని లోడు వాహనాలు వెళితే ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని మూడు ఏళ్ళ క్రితమే కొద్దిపాటి మట్టి కొట్టుకుపోయినప్పుడు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోలేదని, కనీసం పర్యవేక్షణ కూడా చేయలేదని ఆ రోజుపట్టించుకుని మరమ్మత్తులు చేపడితే రోడ్డు కృంగిపోకుండా ఉండేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాజీ జడ్పీటీసీ బుజ్జిచిన్నాలమ్మ డిమాండ్ చేశారు. ఈ కాజువే పై నిత్యం మూడు గ్రామాల ప్రజలు రాకపోకులు సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలోటీడీపీ బూత్ ఇన్చార్జి కొచ్చా కాసులమ్మ, టీడీపీ నాయకులు కోసూరి మల్లిరెడ్డి,దోమాదుల వీరబాబు, కోసూరి వీరబాబు,కోసూరి మంగారావు, కాకూరి రోబో, తమదాల చంటిబాబు తదితరులు ఉన్నారు.

## శ్రీగణపతి యువ బాల భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు





**కాకినాడ,మేజర్న్యూస్ :** కాకినాడ టూటౌన్ మునిసబువీధిలో హరీష్ స్పోర్ట్స్ వద్ద శ్రీగణపతి యువ బాల భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీగణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ట్రాక్టర్లో టన్ను మట్టితో చేసిన త్రిముఖ గణపతి విగ్రహన్ని ఉంచారు. ఉత్సవకమిటి చైర్మన్తలాటంహరీష్ అన్నపూర్ణ దంపతులు త్రిముఖగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ఉత్సవ ఊరేగింపును ప్రారంబించారు. మునిసబువీధి వద్ద ప్రారంభమైన ఊరేగింపు నూకాలమ్మగుడి, రైల్వే స్టేషన్ రోడ్ మీదుగా ఓవర్ బ్రిడ్జి క్రిందగల శ్రీ గాటీలమ్మతల్లి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుంది. అక్కడ గల విజయ గణపతి స్వామివారి ఆలయంలో ప్రతిష్టంచిన కాణిప ాకం గణపతి విగ్రహన్ని ట్రాక్టర్ పై ఉంచి మెయిన్ రోడ్ మీదుగా జగన్నాధపురం వద్దగల వినాయక సాగర్కు బయలుదేరింది. వినాయకసాగర్కు ఊరేగింపు చెరుకుంది. అక్కడ ఉత్సవ కమిటి సభ్యులు త్రిముఖ గణపతి మట్టి విగ్రహాన్ని గంగమ్మ ఓడితో నిమజ్జనం చేసారు. ఈకార్యక్రమంలో శ్రీ గణపతి యువ బాల భక్త బృందం ఉత్సవ కమిటి సభ్యులు, తలాటం హరీష్ మిత్ర బృందం పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా గణేష్ నిమజ్జనం...



### – అర్థం పర్థం లేని పాటలు, అశ్లీల నృత్యాలు వద్దు
### – పిఠాపురం శ్రీబాల గంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శాస్త్రోప్తంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని, అర్థంపర్థం లేని పాటలు అశ్లీలను నృత్యాలు వద్దని పిఠాపురం శ్రీబాల గంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. వారి ఆధ్వర్యంలో... శ్రీపాద బాపనాచార్యుల ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణేశుని నిమజ్జన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీపాద శక్తి గణపతి స్వామి వారిని పిఠాపురంలో హిందూ సంప్రదాయంతో మనసునిండా గణపతిని ఆరాధిస్తూ భక్తితో... కాషాయ ధ్వజాలతో, నగర సంకీర్తనలతో, కులాలకు రాజకీయాలకు అతీతంగా ఊరేగింపు జరిపి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వరునికి నమస్కరించి.... స్వామి గణేశ, నీమీద భక్తి, పదిరోజులతో పోయేది కాదు, ప్రాణం పోయే వరకూ పూజిస్తూనే ఉంటాం... వెళ్లి మళ్లీ రా... వినాయక అని స్వామివారికి చెప్పి వీడ్కోలు పలికారు. అనంతరం చిత్రాడ గ్రామంలో గల స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం కోనేరులో శాస్త్రోక్తంగా నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలగంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గణపతి నవరాత్రులు హిందూ ధర్మం విలువలు కాపాడే విధంగా అందరూ నిర్వహించాలని, అర్థం పర్థం లేని పాటలు, అశ్లీల నృత్యాలు, మద్యపానాలకు వేదిక కాకూడదు అని అందరికీ తెలియజేయుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాద బాపనార్యుల ఆలయ శ్రీబాల గంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 18న యానాం బంద్





**కాకినాడ,మేజర్న్యూస్ :** ఈ నెల 18వ తేదీన పాండిచ్చేరి వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటూ పాండిచ్చేరి రాష్ట్రానికి చెంది ఉమ్మడి తూర్పులో భాగంగా ఉన్న యానాంలో కూడా ఈ బంద్ విజయవంతంకు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. యానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధని దినేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం పట్టణంలో పర్యటించారు. విద్యా సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్యవేత్త లను కలసి బంద్ విజయవంతంకు సహకరించాలని కోరారు.

## ఘనంగా వినాయక పుష్కరోత్సవాలు



కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, సాయిబాబా మందిరం మరియు శ్రీ అభయాంజనేయ స్వామివార్ల ఆలయప్రాంగణంలో గణపతి ఆలయ ప్రతిష్టించి పుష్కరవార్షికోత్సవాలు ఆలయకమిటీ చైర్మన్శ్రీ కడియాల సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇంద్రపాలం బ్రాహ్మణ అగ్రహారంలో కడియాల దంపతులచే గణపతి హోమం మరియు భక్తులచే విఘ్నేశ్వర ప్రతిమలకు సహస్ర గరికపూజలు, విశేషపూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అదేవిధంగా అన్నప్రసాదం వితరణ భారీస్థాయిలో చేసారు. స్థానిక ఇంద్రపాలెం మూడు గుళ్ళు కమిటీ హాల్ వద్ద శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ప్రతినిధి బృంద సభ్యులు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకుని గణపతి హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘ ముఖ్య సలహాదారులు నాగ మహాశయ, కవికొండల భీమ శంకరం, గౌరవ అధ్యక్షులు తనికెళ్ళ రాంబాబు, గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ, నాగదేవర లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి డా॥పరశురామ్, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, జి.విష్ణుభోట్ల సత్యనారాయణ, గుండు శ్రీనివాస్, చల్ల రామయ్య, రాంజీ,పురోహితులు తంగిరాల శివ రామకృష్ణ, గునుపుడి శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు. చైర్మన్ కడియాల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గణపతి ఆలయం ప్రతిష్టించి 12 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా ఈ సంవత్సరం పూజాకార్యక్రమాలు భారీస్థాయిలో భక్తుల సహాయంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘానికి ఉపాధ్యక్షులుగా కూడా భాధ్యతలు నిర్వహిస్తున్నానని అందుల్ల వారందరి సహకారాలతో పూజాకార్యక్రమాలను విశేషంగా భక్తులందరిని భాగస్వామ్యం చేస్తూ నవరాత్రి పూజలను జరిపామన్నారు.

## వినాయకుడికి బై బై చెప్పిన భక్తులు



**రాజవోమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి, రాజవమ్మంగి తలితర గ్రామాలలో గణనాథుడికి 9 రోజులు పూజలు నిర్వహించి 10వ రోజు ఆ మహాగణపతికి బై బై చెప్పి తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. 99 క్వార్టర్స్ రోడ్ లో కేబుల్ మూర్తి, బి వి ఎస్ ఎన్ గుప్తా తదితరుల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథుడు, విద్యానగర్లో ఏర్పాటు చేసిన గణనాథుడు,చీడిపల్లి వారి వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడు 9 రోజులు పాటు భక్తులచే పూజలు అందుకని 10వ రోజు సోమవారం గ్రామ పుర వీధిలో బాజా భజంత్రిలు, డప్పు వాయిద్యాలు, సంస్కృతిక కార్యక్రమాలతో సింగంపల్లి మదేరు వాగు, వట్టిగడ్డ కాలువ లవద్ద నీటిలో తల్లి గంగమ్మ ఒడిలో తనయుడు గణనాథుని చేర్చి ఘనంగా నిమజ్జం చేశారు. కార్యక్రమంలో బొద్దిరెడ్డి త్రిమూర్తులు, బి వి ఎస్ ఎన్ గుప్తా, పోలిన సత్తిబాబు, కరాసు శ్రీను అధిక సంఖ్యలో మహిళా భక్తులు, యువకులు, చిన్నారులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్పై వెంకయ్య నేతృత్వంలో పోలీసులు విధులు నిర్వహించారు.

## జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్‌లో అన్నదానం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్డు లోపల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడబాల కుందరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో పేదలకు ఉచిత భోజనం అందించారు.

ఈ సందర్భంగా గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయలకే భోజనం అందిస్తుంటే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు రద్దు చేస్తే రెండు సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఉచితంగా భోజనం అందిస్తు న్నారని ఈవారం అడబాల కుందరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు అడబాల రామాంజనేయులు ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, సేవా నరసింహ మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, కంటిపూడి రామారావు, వెంపాటి రాజు, పైలా వెంకన్న, నకిరెడ్డి సూర్యావతి, ఎండి కాజా, మారిశెట్టి గంగ, నాగిరెడ్డి అనిల్, దార్ల నానాజీ, ప్రేమ స్వరూప్ బుజ్జి, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజల ద్వారా సమైక్యత పెరుగుతుంది- మండలిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్.ఆర్.నగర్ లో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కాలనీ భక్త బృందం ఎన్నడు లేని విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ముగింపు సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిపించారు. చివరి రోజున సోమవారం రోజున అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి నగరంలో ఉన్న ప్రముఖులు విచ్చేసి స్వామివారి దర్శించుకోవడం గొప్ప విషయం. ఈ సందర్భంగా మండలిక వెంకటశాస్త్రి మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ఆర్.ఆర్. నగర్ లో భక్తులు అందరి సహకారంతో విశేషంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ వచ్చామన్నారు. కాలనీవాసులందరూ కలిసిమెలసి ఈ పండుగ జరుపుకోవడం ద్వారా సమైక్యత భావాన్ని చాటుకున్నారని అన్నారు. ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించడమే కాక భజనలు, సామూహిక కుంకుమ పూజలు, గాన కచేరీలు ఏర్పాటుచేసి హిందూ వాదానికి మరింతగా సంఘటితంగా గణపతి ఉత్సవాన్ని పూర్తి చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.ఫణి ప్రసాద్ బాబు, జాగీర్దార్ ప్రేమ్ కుమార్, ఎం.వి. కృష్ణారావు, డి.అనూష, భగవాన్, రోటరీ గ్రీన్ సిటీ అధ్యక్షులు కందాల రవి, లయన్స్ ఎలైట్ అధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ, లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు, సాయి శర్మ, జి.వి.ఆర్.శర్మ, చిట్టి రాజు, కప్పగంతుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి బ్యూటీషియన్ కోర్సులు దోహదం



కాకినాడ, మేజర్ న్యూస్ : మహిళల స్వయం ఉపాధికి బ్యూటీషియన్ కోర్సులు ఎంత గానో ఉపయోగపడ తాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్, డిస్ట్రిక్ట్ మెంటార్ డా.బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ మెయిన్ రోడ్లోగల మినా బ్యూటీ బ్యూట్ స్కూల్ లయన్స్ క్లబ్ శ్రీకారం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బ్యూటీషియన్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సఖీ ప్రెసిడెంట్ కోడాలి ఉమాదేవి అధ్యక్షత వహించగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. ఈసందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ మహిళలు జీవితంలో స్థిర పడేందుకు బ్యూటీ షియన్ వృత్తి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డా.బాదం బాలకృష్ణ మాట్లాడుతూ వేలకు వేలు ఖర్చు చేసి బ్యూటీషియన్ కోర్సు చేయాలసి ఉంటు ఒదని కాని లయన్స్ క్లబ్ శ్రీకారం ప్రెసిడెంట్ డా. మీనాఫ్రెహన్ వారి క్లబ్ తరపున ఉచితంగా అందించడం శు భపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ పద్మతులసి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరి, మీనా బ్యూటీ పార్లర్ వ్యవస్థాపకురాలు జరిన్ ఎతేషమ్, బ్యూటీషియన్ కోర్సు నేరుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా 96వ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం




**అంబాజీపేట, మేజర్న్యూస్ :** అంబాజీపేట వాసవీ ఫంక్షన్ హాల్లో జరిగిన రుద్రాభిషేకానికి శ్రీ సత్య సాయి రాష్ట్ర వేదాధ్యయన విభాగ సమన్వయంకర్త కొఠారి హరిప్రసాద్‌శర్మ బ్రహ్మత్వం వహించారు. ప్రపంచశాంతి, లోక కళ్యాణార్థాన్ని ఆకాంక్షిస్తూ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర వేదాధ్యయన విభాగం ఆధ్వర్యంలో 96వ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. సుమారు 40 మంది వేద పండితులు నమక, చమకాలు, వేదాధ్యయనం గావించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు అడబాలకొండ బాబు కాకినాడ జిల్లా అధ్యక్షులు వై.గోవిందరాజులు జోనల్ కన్వీనర్ డాక్టర్ జి.ప్రభాకర్, ఆర్.నారాయణరావు, జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్త ఆడపా రాంబాబు, సేవ రాంబాబు, నెక్కంటి లక్ష్మీ, సేవా, విద్య విభాగ సమన్వయ కర్తలు సీ.హెచ్. అరుణాదేవి, శిష్టా గుణ రంజన్, సీ.హెచ్.దుర్గా భవాని, తేతలి సుబ్బారెడ్డి, పెచ్చెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తొలుత సత్యసాయి సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రశాంతి పతాక ఆవిష్కరణ. గోమాత పూజ, మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో భాగంగా పురవీధుల గుండా సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటాన్ని ఊరేగించారు. అనంతరం సుమారు 2600 మందికి భారీ అన్నసమారాధన చేశారు.

## అట్టహాసంగా గణేష్ నిమజ్జనం



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరులో గణేష్ నవ రాత్రుల్లో భాగంగా బాల గణపతి కి భక్తి శ్రద్దలతో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు జరిపించి భజన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి ముందుగా లడ్డు వేలంపాట మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఉండమట్ల వెంకటేశులు వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నరవ శ్రీనివాస్, వినయ్, ఉండమట్ల త్రిమూర్తులు, దేగల కామరాజు, సోమిశెట్టి శ్రీను, బాల గణేష్ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో భారీ అన్న సమారాధన



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం ఉప్పలపాడులో గణపతి నవరాత్రుల్లో భాగంగా సోమవారం లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉప్పలపాడు జనసేన పార్టీ నాయకులు మేడి బోయిన శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు జరిపించి, లక్ష్మీ గణపతి కరుణ కటాక్షాలను పొందడం ,భారీ అన్న సమారాధన చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి సోమరాజు, మేడిపోయిన శివరామకృష్ణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు.

# నగర ప్రజలకు త్రాగునీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేసే దిశగా కూటమి ప్రభుత్వ చర్యలు

**– శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా పూర్తిస్థాయిలో రెండు పూటల అందించే విధంగా చర్యలు చేపట్టనున్నామని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. సోమవారం స్థానిక గోదావరి గట్టున ఉన్న హెడ్ వాటర్ వర్క్సును పరిశీలించి అనంతరం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల నేపథ్యంలో నగర ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా పూర్తిస్థాయిలో రెండు పూటల అందించే విధంగా చర్యలు చేపట్టనున్నామని, ఆ దిశగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల కాలంలో స్థానిక నాయకులు నగరంలో ఇతర కార్యక్రమాలకి నిధులను వెచ్చించారు తప్ప, నగర ప్రజల దాహార్తిని తీర్చే త్రాగునీటి సమస్యని పరిష్కరించే దిశగా దృష్టి సారించలేదన్నారు.



ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఆ దిశగా ప్రభుత్వ ఏర్పడిన రెండు మాసాల్లోనే నగర ప్రజలకు రెండు పూటల శుద్ధి చేసిన త్రాగునీటిన అందించాలని నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్నమన్నారు. అధికారులందరూ అనుభవం ఉన్న వారిని వారిలో సమన్వయం లోపం కనబడుతుందన్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ప్రజలకు త్రాగునీటినందించే వాటర్ వర్క్స్ వద్ద అదనపు మోటార్స్ ఏర్పాటు చేసుకునే విధంగా దృష్టి సారించాలని ఒక మోటర్ పనిచేయకపోయినా, రెండో మోటార్‌తో ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. త్రాగునీటిని పంపింగ్ చేసే మోటారు చెన్నై నుంచి రావాల్సి ఉంటుందని ఆర్డర్ చేసిన రెండు నెలల్లో వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఎవరు ఇటువంటి అంశాలను పట్టించుకోలేదన్నారు. రాజమహేంద్రవరానికి నీటి కొరత లేకుండా పూర్తిస్థాయిలో త్రాగునీటి అందించే విధంగా కూటమి ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యుల ఆది రెడ్డి వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నగరపాలకు సంస్థ ఎస్ఈ జి.పాండురంగారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ నివాసంలో గణేశుని లడ్డు రూ.1.6 లక్షలు

**– లడ్డు దక్కించుకున్న జనసేన వీర మహిళ బుర్రా దివ్య రాజ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసంలోని గణేశుని లడ్డుకు వేలంపాట నిర్వహించగా జనసేన వీర మహిళ బుర్ర దివ్య రాజ్ 1.6 లక్షలు ( అక్షరాలా ఒక లక్ష ఆరువేల రూపాయలు) దక్కించుకున్నారు. జనసేన వీర మహిళ, షీ టీం ఫౌండేషన్ వేలంపాట ద్వారా దక్కించుకున్న లడ్డును పిఠాపురం కుక్కుటేశ్వర ఆలయంకు చేర్చి ఆలయ అర్చకుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ పవన్ కళ్యాణ్ పై ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నానని తెలిపారు. తాను వేలంపాట ద్వారా దక్కించుకున్న గణేశుని లడ్డును నియోజకవర్గం లోని 54 పంచాయతీ గ్రామాలకు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వేలం ద్వారా వచ్చిన లక్షా ఆరువేల రూపాయలను చెక్కు రూపంలో పిఠాపురం వరద బాధితులకు అందజేసేందుకు జనసేన పార్టీ సహాయ నిధికి అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

**– 4 వేలమంది భక్తులకు భారీ ఎత్తున అన్నదానం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ కోకిల సెంటర్ యాభై బిల్డింగ్ సెంటర్ నందు మాజీ కార్పొరేటర్ కంపర బాబి ఆధ్వర్యంలో గణపతి భక్త బృందంచే నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా కంపర బాబి మాట్లాడుతూ తన సోదరుడు స్వర్గీయ కంపర రమేష్ నేతృత్వంలో గణపతి నవరాత్రులు అత్యంత వైభవోతంగా నిర్వహించడం జరిగేవని,ఆయన లేని లోటు తీరందని అయితే ఆయన జ్ఞాపకాలతో గణేష్ ఉత్సవాలు యధావిధిగా జరిపించాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ ఉత్సవాలు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కంపర రమేష్ మిత్రమండలి సహాయసహకారాలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని బాబి తెలిపారు. గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం చేసామని, ఈ అన్నదాన కార్యక్రమానికి 4వేల మంది భక్తులు, మహిళలు, వృద్ధులు, నగర ప్రముఖులు ఈ అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని బాబి తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, జక్కా శ్రీను, కృష్ణ చైతన్య, డాక్టర్ చిట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి నిమజ్జన కార్యక్రమాలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని వాడవాడలా గణపతి నవరాత్రులను ఎంతో భక్తిప్రవర్తలతో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి తొమ్మిదవ రోజు గణనాథుని నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆశ్రమ కూడలిలో లక్ష్మీ గణపతి నిమర్జనం కార్యక్రమాన్ని, హై స్కూల్ వద్ద గణనాథుని నిమజ్జనం కార్యక్రమాన్ని, అలాగే తిమ్మాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జనా కార్యక్రమాన్ని గ్రామంలోని పురవీధులలో ముందుగా విశేష పూలమాలికలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంపై గణనాథుని విగ్రహాలు ఉంచి పూజలు అనంతరం గ్రామ పురవీధులలో చిత్ర విచిత్ర వేషాలతో, డీజే సౌండ్ సౌండ్ సిస్టం, కుర్ర కారు కేరింతలతో, అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంట కోటి, ఘంటా లక్ష్మణ్, తుంపాటి పద్మ వరప్రసాద్, ఘంటా అచ్యుత్రామయ్య, ఆచంట నాని, ఆచంట సురేష్, సాయినాథ్ రామకృష్ణ, వాళ్ల రామ్మోహన్,కంచు రాహుల్, ఘంటా గాంధీ, గంగాధర్, మోహన్ బాబా,ఘంటా అజయ్, మనుబోలు అరుణ, పాకనాటి శేషు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటికి శ్రీ విశ్వకర్మ యజ్ఞ ఆహ్వాన పత్రిక



**ద్వారకాతిరుమల మేజర్‌న్యూస్:** స్థానిక ఆళ్వార్ కథనం నందు 17వ తేదీ ఉదయం శ్రీవిశ్వకర్మ యజ్ఞ 6వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం నల్లజర్ల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం 9 గంటలకు శ్రీవిఘ్నేశ్వర పూజ, శ్రీగాయత్రి విశ్వకర్మ పూజ, 10 గంటలకు జెండా ఆవిష్కరణ, 11:30 గంటలకు మహా భగవానుని మహాప్రసాద నివేదన,12 గంటలకు అన్న సమారాధన, మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవము అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మండలవిశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు, మండల టిడిపినాయకులు మటపర్తి రూపేష్‌కుమార్ బద్రి ఉన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో తొలిసారిగా సి.పి.ఆర్.పై శిక్షణ



**రాజమండ్రి, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రథమ చికిత్సా దినోత్సవాన్ని పురస్కరించుకునిసి.పి.ఆర్.పై శిక్షణ కార్యక్రమాన్ని ఎస్.బి. మోటార్స్ మారుతీ కార్ల షోరూం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు మరియు ఎస్.బి.మోటార్స్ జనరల్ మేనేజర్ అయిన మద్దుల వి.ఎస్.శ్రీరామ గుప్త అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ ముదునూరి వాణిశ్రీ, అభయ ఎమర్జెన్సీ అధినేత డాక్టర్ రెడ్డి ప్రసాద్, డా॥ వేణుగోపాల్ మరియు డా॥ మహేష్ కుమార్ పాల్గొని సభ్యులు మరియు షోరూం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మన దగ్గరలో ఎవరేనా కార్డియాక్ అరెస్ట్ వంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పుడు హాస్పిటల్‌కి తీసుకువెళ్లేలోపు మన రెండు చేతులతో చేసే సిపిఆర్ టెక్నిక్స్ ని దృశ్య శ్రవణ్ రూపంగా సోదాహరణంగా వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా అనేక సందర్భాలలో ప్రాణాలని కాపాడవచ్చన్నది మనం నిత్యం తెలుసుకుంటున్నామని తెలిపారు. ఒక్క డాక్టర్‌గా ఎంత డబ్బు సంపాదించిన రాని తృప్తి, ఒక్క ప్రాణం కాపాడినప్పుడు వస్తుందని అదర్శ హాస్పిటల్ డా॥ పద్మజ చెబుతూ మీలో ఏ ఒక్కరు ఈ విధంగా ప్రాణం కాపాడినా ఈ ట్రైనింగ్ విజయవంతమే అని కార్యక్రమం ప్రాధాన్యత వివరించారు. ఈ ట్రైనింగ్ ఇచ్చిన డాక్టర్లను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీరామగుప్త మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొలిసారిగా సి.పి.ఆర్.కార్యక్రమాన్ని కార్మికుల కోసం నిర్వహించడం జరిగిందన్నారు.వైద్యులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం ద్వారా ఆశించిన ఫలితాలను పొందగలమని అన్నారు. వీరి నివాసప్రాంతాలలో యిటు వంటి అవగాహనా కార్యక్రమాలు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. అంబులెన్స్ వచ్చేలోపు సి.పి.ఆర్.చికిత్స ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, యిటీవల కాలంలో ప్రసారమాధ్యమాలు మరియు పత్రికల ద్వారా మనందరికి తెలుసుకున్న విషయాన్ని గుర్తుచేసారు. కేవలం సేవాకార్యక్రమాల నిర్వహణే కాక మానవప్రాణాలు రక్షించే అవగాహనాకార్యక్రమాలు చేపట్టడం కూడా గొప్పసేవన్నారు.వైద్యులు, క్లబ్‌సభ్యుల సహకారంతో సామాన్యప్రజలకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమం చేసామన్న సంతృప్తి కల్గిందన్నారు.క్లబ్ కార్యదర్శి వెన్నా కుమారస్వామి వందన సమర్పణ చేయగా, క్లబ్ అడ్మిన్ గ్రంధి వసంత కుమారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఉలగంటి రాఘవరావు, కక్కిరాల బుచ్చిరాజు, రవి కుమార్, సురేష్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం స్వచ్ఛత హి సేవా



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం జిల్లా స్థాయి కార్యక్రమం రాజమహేంద్ర వరం లో, విశ్వ కర్మ జయంతి వేడుకలు కలెక్టరేట్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. స్వచ్ఛత హి సేవా తొలి రోజు కార్యక్రమం జిల్లా స్థాయిలో, మండల, గ్రామ స్థాయిలో మానవ హారం, శుభ్రత పై మెగా డ్రైవ్ ను ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ఆధ్వర్యంలో ప్రజలతో సామూ హిక పరిశుభ్రత డ్రైవ్‌లు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య సంరక్షణ, సేవలు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం వై.జంక్షన్ వద్ద ఉదయం 9.30 గంటలకు నిర్వహించి సంతకాలు సేకరణ, గొడప్రతి ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. విశ్వ కర్మ జయంతి వేడుకల ను బొమ్మూరు స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు జిల్లా పర్యటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషుబాబ్జి**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరనిలోటని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పెద్దాపురం మండల దివిలిలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. సభ ప్రారంభం ముందుగా ఏచూరి చిత్రపటానికి ఆజాద్ నేషనల్ ఆర్మీ అధ్యక్షులు కొత్త వెంకట శ్రీనివాసరావు (కోటి) పూలమాల వేసారు. విద్యార్ధి దశలోనే కమ్యూనిస్టుగా మారి ప్రజా ఉద్యమాలవైపు అడుగుపెట్టారన్నారు. అత్యంత చిన్నవయస్సులో కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారని తరువాత పోలిట్‌బ్యూరోకు, సిపిఎం అఖిల భారత కార్యదర్శి స్థాయికి ఎదిగారన్నారు. పార్లమెంట్ సభ్యునిగా 2 సార్లు పనిచేసి ప్రజా సమస్యలను రాజకీయ ఎజెండా మీదకు తీసుకువచ్చారని అన్నారు. కార్మిక సమస్యల మీద నిరంతరం పార్లమెంట్లను బయట అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. యుపిఏ ప్రభుత్వంలో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలకు అవసరమైన ఉపాదిహామీ, సమాచారహక్కుచట్టం, అటవీహక్కుల చట్టం తేవడంలో కృసి సల్పారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులతో సంబందాలు కొనసాగిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తోడ్పాటు అందించారన్నారు. అత్యున్నతమైన జెఎన్‌యు లో 3 సార్లు అధ్యక్షునిగా పనిచేయడమే కాకుండా నాటి ప్రధాని ఇందిరా గాంధీని జెఎన్‌యు విసిగా రాజీనామ చేయాల్సిందే అని పట్టుబట్టారని తెలిపారు. లౌకిక వాదులను ఐక్యం చేయడంలో దేశంలో, రాజ్యాంగాన్ని కాపాడడంలో ఎనలేని కృషి చేసారన్నారు. ఇంత మహోన్నత వ్యక్తి మన జిల్లా వాడు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి డిక్రాంతి కుమార్. దాడి బేబీ, కేదారి నాగు, సిరిపరపు శ్రీనివాస్, మంతెన సత్తిబాబు, రేలంగి బుజ్జి కొమిరెడ్డి బుజ్జి, పాలాని సత్తిబాబు, ఎర్రశెట్టి పెదకాపు, తుమ్మల నాని, గొందేసి రాజా, సూర్య కుమారి, నాగేశ్వరి, చక్ర లక్ష్మి, కామేశ్వరి దీవెన, రేలంగి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓ బొజ్జ గణపయ్య వెళ్ళిరావయ్య

**– ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో సోమవారం వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గణపతి పప్పా మోరియా అంటూ గణేష్ ప్రతిమలను బాణాసంచా కాల్పులు బ్యాండ్ మేళ తాళాల మధ్య ఊరేగిస్తూ గోదావరి కాలువల్లో నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున యువతి యువకులు పాల్గొని రంగులు చల్లుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

ఆత్రేయపురంలో ఆంజనే యస్వామి కోవెల వద్ద పెద్ద రామాలయం చిన్న రామాలయం బండారు కాలనీ కాలువ రేవు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తదితరచోట్ల నిమజ్జనం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే పలు గ్రామాల్లో చవితి మందిరాల్లో ఉంచిన లడ్డూలకు వేలంపాటలు నిర్వహించగా భక్తులు అధిక ధరకు పాడి దక్కించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిభలో ఘనంగా గణపతి నిమజ్జనం



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతిభ పాఠశాలలో గణపతి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన మందిరం లో శ్రీ విద్యా గణపతి స్వామి విగ్రహాన్ని నేడు అంగరంగ వైభవంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి తీన్మార్ వాయిద్యాలతో కూడిన నృత్యాలతో,ఆనందోత్సాహాలతో కోలాహలంగా నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. వి. వి. జి.ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణపతి విఘ్నాలు తొలగించడానికి, జ్ఞానాన్ని ఇవ్వడానికి అధిపతి అని,అందువల్ల గణపతి నవరాత్రులు సందర్భంగా పిల్లల చేత మంచి విద్యనీ ప్రసాదించాలనే కోరికతో వినాయకుని పూజలు నిర్వహింపచేస్తారు. తమ పాఠశాలలో ఇటువంటి మతపర పండుగలు నిర్వహించడం ద్వారా అన్ని సాంప్రదాయాలను గౌరవించడం, మత సామరస్యాన్ని కల్గి ఉండటం విద్యార్థులకు అలవాటు చేస్తామని తెలియజేస్తూ, విద్యార్థులందరికీ మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని అందరి తరపున శ్రీ విద్యా గణపతిని ప్రార్థిస్తున్నానని సందేశంగా తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులే ప్రఘాఢ భక్తితో తమ ఇంటివద్ద తయారుచేయించి తెచ్చియిచ్చిన పులిహోర,కుడుములు,కేసరి, శనగలు మొదలగు వాటిని వినాయకునికి నైవేద్యంగా సమర్పించి, వాటిని ప్రసాదంగా విద్యార్థులందరికీ, పరిసర ప్రాంతవాసులకు, తల్లిదండ్రులకూ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వి.వి.జి ప్రకాష్ ,డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ ,పాఠశాల ప్రిన్సిపాల్ టి.సునీత, వైస్. ప్రిన్సిపాల్ పి.శ్రీ గౌరీ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# కామన్ గెమింగ్ హౌస్‌లో పేకాట శిబిరం

**ఆదివారం సాయంత్రం పోలీసులు దాడి**
**ముగ్గురు అన్నవరం దేవస్థానం ఉద్యోగులతో పాటు ఆరుగురు అరెస్టు**
**రూ.83వేలు,కొన్ని టోకెన్లు ,టేబుల్ లు,కుర్చీలు స్వాదీనం**
**పాత్రికేయులకు వివరించిన సిఐ చిన్నకేశవ**

**తుని, మేజర్‌న్యూస్ :** తొండంగి మండలం తేటగుంట గ్రామ శివారులో కామన్ గేమింగ్ హౌస్ లో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై తుని రూరల్ సిఐ చెన్నై కెశవ ఆదేశాలతో ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం ముగ్గురు ఉద్యోగులతో పాటు ఆరుగురు పేకాట రాయుళ్ల ను అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ దేవస్థానం ఉద్యోగులు పేకాటలో దొరకడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. పోలీస్ అరెస్ట్ చేసిన దేవస్థానం ఉద్యోగుల్లో కోటగిరి కొండలరావు,ఇనుగంటి రామారావు, జ్యోతుల శ్రీనివాసులు ఉన్నారు. వీరు దేవస్థానం ఉద్యోగులుగా పేరు ప్రఖ్యాతలు ఉన్న వ్యక్తులు. ఇలా పేకాటలో దొరకడంపై తీవ్ర చర్చ నడుస్తోంది. నిజాయితీగల అధికారిగా చెప్పుకుంటున్న ఈవో రామచంద్రరావు వీరిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపడతారో వేచి చూడాలి.తుని రూరల్ %ూా% పోలీసులు తేటగుంట అవుట్ స్కర్ట్స్‌లో ఉన్న కామన్ గేమింగ్ హౌస్‌పై దాడి చేసి డబ్బు పందెం కాస్తూ కార్డులు (ఛాన్స్ గేమ్) ఆడుతూ తొమ్మిది మంది వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ నేరం %ూా% గేమింగ్ యాక్ట్, 1974 పరిధిలోకి వస్తుంది కాబట్టి, పోలీసులు తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశారు, వీరిలో రూ. పందెంలో డబ్బును స్వాధీనం చేసుకున్నారు. 83,910/- మరియు స్వాధీనం చేసుకున్న రూ. 83,910/-, పది కుర్చీలు మరియు ఒక టేబుల్. 1తుని రూరల్ మండలం తేగుంట గ్రామానికి చెందిన చోడరాజు రామరాజు తండ్రి పద్మనాభరాజు2. శంకవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన దండు వెంకట సుబ్బరాజు తండ్రి లచ్చిరాజు. 3. పెంటకోట పద్మరాజు, ఏలేశ్వరం గ్రామం మరియు మండలం యొక్క తండ్రి అచ్చారావు 4గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటకు చెందిన ఇనుగంటి గోపాలకృష్ణ తండ్రి జోగారావు. 5. తుని రూరల్ మండలం తేటగుంటకు చెందిన చోడరాజు సత్యర్మచంద్రరాజు, S/o కొండ రాజు6. శంకవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన వీర్ల సూరిబాబు తండ్రి సూరిబాబు. 7కోటగిరి వెంకట సత్య శేష రామకృష్ణ కొండలరావు, శంకవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన తండ్రి



ఆనందరావు(అన్నవరం దేవస్థానం ఉద్యోగి). 8. శంకవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఇనుగంటి వెంకట రామారావు, తండ్రి రంగారావు. (అన్నవరం దేవస్థానం ఉద్యోగి).

9శంకవరం మానదలకి చెందిన అన్నవరం గ్రామానికి చెందిన జ్యోతుల శ్రీనివాస్ తండ్రి అమ్మన్న. (అన్నవరం దేవస్థానం ఉద్యోగి). ఈ సందర్భంగా తుని రూరల్ సిఐ చెన్నకేశవ మాట్లాడుతూ పేకాట శిబిరాలు నిర్వహించడం పేకాట ఆడేలా ప్రోత్సహించడం నేరం. అటువంటి నేరగాళ్లపై ప్రత్యేక నిఘాతో పేకాట నిరోధానికి గట్టి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.